27-05-2025
మంగళవారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM

ప్రభాత
# జయభేరి

తెలుగు దినపత్రిక

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 02 | సంచిక : 239 | పేజీలు : 8 | వెల : 4

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



2 లో

## 11 ఏళ్లలో ఎంతో సాధించాం

■ సాధించాల్సింది ఎంతో ఉంది

**జయభేరి, న్యూఢిల్లీ, మే 26 :**

2014 మే 26.. సాయంత్రం 6 గంటల 13 నిమిషాలకు భారత దేశ ప్రధాన మంత్రిగా తొలిసారి నరేంద్ర మోదీ ప్రమాణాస్వీకారం చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయన పాలన నిరాంటంకంగా కొనసాగుతోంది. 2014, 2019, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో.. అఖండ విజయాలను నమోదు చేసి.. వరుసగా మూడు సార్లు ప్రధాని పదవిని స్వీకరించారు. అప్రతిహతంగా దూసుకెళ్తున్న మోదీ పాలన నేటితో 11 ఏళ్లు పూర్తి చేసుకుంది. భారత దేశ మొట్టమొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ తర్వాత అత్యధిక కాలం ఈ దేశానికి సేవలందించిన ప్రధానిగా నరేంద్ర మోదీ పేరు చిరస్థాయిగా చిలిచిపోనుంది.

# త్వరలో మంత్రివర్గ విస్తరణపై ప్రకటన



■ సామాజికవర్గాల వారీగా కసరత్తు

■ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అవకాశం?

■ మంత్రివర్గ విస్తరణపైనా చర్చలు


■ మరో రెండు రోజులు ఢిల్లీలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

...మిగతాది 2 లో

రేవంత్‌తో పాటు పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఉన్నారు.సోమవారం ఉదయం వేణుగోపాల్‌తో కలిసి రాహుల్‌గాంధీని కూడా సీఎం రేవంత్‌రెడ్డి కలువనున్నారని తెలిసింది. అలాగే మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే అపాయింట్‌మెంట్ లభించడంతో మరో రెండు రోజుల పాటు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉంటారని తెలిసింది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా కలిసి కార్యవర్గం ఎంపిక ప్రతిపాదనలపై మహేశ్‌కుమార్‌గౌడ్ చర్చించినట్టు తెలిసింది.పీసీసీ అధ్యక్షుడు, అధిష్ఠానం సంయుక్తంగా చేసిన కసరత్తుపై తుదిగా సీఎం రేవంత్‌రెడ్డితో అధిష్ఠానం చర్చించాక, పీసీసీ కా ర్యవర్గం, మంత్రివర్గ విస్తరణ రెండింటిపై స్పష్టత రానున్నదని ఈ వర్గాల సమాచారం. పీసీసీ కా ర్యవర్గం ఖరారు దాదాపు ఒక కొలిక్కి రావడంతో ఈ నెలాఖరున ప్రకటించే అవకాశం ఉన్నట్టు తె లిసింది.

**జయభేరి, హైదరాబాద్, మే 26 :**

పీసీసీ కార్యవర్గం ఎంపికకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్టు ఆ పార్టీ వర్గాల తాజా సమాచారం. ఈ నెలాఖరున పీసీసీ కార్య వర్గాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. మంత్రివర్గ విస్తరణను కూడా అధిష్ఠానం తేల్చేపని లో ఉన్నట్టు తెలిసింది. నీతి అయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. సుమారు గంటకు పైగా వీరి మధ్య చర్చలు సాగాయి. రేవంత్‌తో పాటు పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఉన్నారు.సోమవారం ఉదయం వేణుగోపాల్‌తో కలిసి రాహుల్‌గాంధీని కూడా సీఎం రేవంత్‌రెడ్డి కలువనున్నారని తెలిసింది. అలాగే మంగళవారం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జు న్‌ఖర్గే అపాయింట్‌మెంట్ లభించడంతో మరో రెండు రోజుల పాటు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలోనే ఉంటారని తెలిసింది. మూడు రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన పీసీసీ అధ్యక్షు డు మహేశ్‌కుమా ర్‌గౌడ్ ఇప్పటికే పీసీసీ కార్యవ ర్గం ఎంపికపై తమ ప్రతిపాదనలను పార్టీ పెద్దల ముందు ఉంచి



## రష్యా అధ్యక్షుడు పుతిన్ పై హత్యాయత్నం!?

■ హెలికాప్టర్‌పై డ్రోన్ల దాడి జరిగినట్లు ఊహాగానాలు

**జయభేరి, మాస్కో, మే 26:**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పై హత్యాయత్నం జరిగినట్లు తెలుస్తోంది. పుతిన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్‌పై డ్రోన్ల దాడి జరిగినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. గుంపులు గుంపులుగా వస్తున్న డ్రోన్ల మధ్యలో పుతిన్ హెలికాప్టర్ చిక్కుకున్నట్లు చెప్పారు. అయితే ఆ దాడి నిజమే అని ఎయిర్ డిఫెన్స్ డివిజన్ కమాండర్ యురీ దాస్కిన్ తెలిపారు.గత మంగళవారం కుర్క్స్ ప్రాంతంలో పుతిన్ పర్యటించారు. ఏప్రిల్‌లో ఉక్రెయిన్ దళాల నుంచి ఆ ప్రాంతం విముక్తి పొందింది. ఈ నేపత్యంలో ఆ ప్రాంతాన్ని పుతిన్ విజిట్ చేశారు. తన పర్యటన సమయంలో గవర్నర్ అలెగ్జాండర్ కిన్షెటిన్‌ను కలివారు. అయితే ఆ సమయంలో ఉక్రెయిన్ డ్రోన్లు.. పుతిన్ హెలికాప్టర్‌ను టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది.ఛానల్ రష్యా 1కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. శత్రు దేశం డ్రోన్లతో దాడి చేసిందని, ఆ దాడి సమయంలో పుతిన్ తన హెలికాప్టర్‌లో ఉన్నారని, సమర్థవంతంగా

...మిగతాది 2 లో

## ప్రాంతీయ పార్టీల్లో పవర్ పంచాయతీలు

2 లో




## ఈ 2న పంచాయతీ ఎన్నికలపై ప్రకటన

■ ఆలస్యమైతే కాంగ్రెస్‌కు మరింత నష్టం.

■ ఉన్నతాధికారులతో సీఎం భేటీ

■ ఎన్నికల నిర్వహణపై సమాలోచన

■ సన్నబియ్యం రేషన్‌కార్డులు రాజీవ్ యువవికాసంపైనే ఆశలు.

■ ఆలస్యమైతే ఇంకా నష్టమనే భయం

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వ పెద్దలు కీలక ప్రకటన చేయనున్నట్టు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత జూన్ 5లోగా స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఎస్ఈసీ, నుంచి ఈ మే రకు ప్రకటన రావచ్చని పేర్కొన్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పీఆర్,

...మిగతాది 2 లో

## దేశ చరిత్రలోనే ఓ రికార్డు



■ విద్యుత్ కార్మికులకు కోటి ప్రమాద భీమా

■ ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనకు అద్దం పడుతుంది

■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**జయభేరి, హైదరాబాద్ :**

విద్యుత్ కార్మికులకు కోటి రూపాయలకు పైబడి ప్రమాద బీమా అందించడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఉదయం ప్రజాభవన్ లో Npdcl పరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జోగు నరేష్ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కుతో పాటు విద్యుత్ శాఖలో నరేష్ శ్రీమతికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందజేసిన సందర్భంగా డిప్యూటీ సీఎం ప్రసంగించారు. విద్యుత్ కార్మికునికి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందించడం కేవలం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వంలోని సాధ్యం అయ్యింది అన్నారు. గతంలో కార్మికుల కోసం ఏ ప్రభుత్వం ఇంత గొప్పగా ఆలోచన, ప్రయత్నం చేయలేదని తమ ప్రభుత్వం వచ్చాకే ఇది సాధ్యం అయింది అన్నారు.

...మిగతాది 2 లో

## వైఎస్సార్ జిల్లా పేరు మార్పు

■ ఏపీ ప్రభుత్వ సంచలన నిర్ణయం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైఎస్సార్ కడప జిల్లా పేరును మార్చి కడప జిల్లాగా మార్చాలని నిర్ణయించింది. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి గౌరవార్థం జిల్లాకు పేరు పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని తీసుకోవడం రాజకీయంగా చర్చనీయాంశం అయింది.




2 లో

ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## త్వరలో మంత్రివర్గ విస్తరణపై ప్రకటన

నట్టు తెలిసింది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కూడా కలిసి కార్యవర్గం ఎంపిక ప్రతిపాదనలపై మహేశ్‌కుమార్‌గౌడ్ చర్చించినట్టు తెలిసింది.పీసీసీ అధ్యక్షుడు, అధిష్ఠానం సంయుక్తంగా చేసిన కసరత్తుపై తుదిగా సీఎం రేవంత్‌రెడ్డితో అధిష్ఠానం చర్చించాక, పీసీసీ కా ర్యవర్గం, మంత్రివర్గ విస్తరణ రెండింటిపై స్పష్టత రానున్నదని ఈ వర్గాల సమాచారం. పీసీసీ కా ర్యవర్గం ఖరారు దాదాపు ఒక కొలిక్కి రావడంతో ఈ నెలాఖరున ప్రకటించే అవకాశం ఉన్నట్టు తె లిసింది. ముఖ్యమంత్రి, డిప్యూటీ ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు ఈ మూడు పదవులలో ఉన్న సామాజిక వర్గాలను దృష్టిలో పెట్టుకొని పార్టీ లో, ప్రభుత్వంలో ప్రాతినిధ్యం లభించని సామాజిక వర్గాలకు పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం కల్పించబోతున్నట్టు తెలిసింది. ఎస్టీ, ఎస్సీ (మాదిగ), మైనార్టీ ఈ మూడు సామాజిక వర్గాలకు చెందిన వారికి వర్కింగ్ ప్రెసిడెంట్లుగా అవకాశం దక్కబోతున్నట్టు తెలిసింది. అలాగే కార్యవర్గంలో కీలకమైన ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులుగా సామాజిక సమీకరణలను దృష్టిలో పెట్టుకొని కసరత్తు చేసినట్టు తెలిసింది.

**వచ్చే నెలలో మంత్రివర్గ విస్తరణ?**

పీసీసీ కార్యవర్గం ఎంపిక కొలిక్కి రావడంతో పార్టీ అధిష్ఠానం మంత్రివర్గ విస్తరణపై ఇక దృష్టి సారించినట్టు తెలిసింది. ఈ నెలఖారున పీసీసీ కార్యవర్గాన్ని ప్రకటించి, వచ్చే నెల జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణకు అధిష్ఠానం సూచనప్రాయంగా అంగీకరించినట్టు ఈ వర్గాల సమాచారం. మంత్రివర్గ విస్తరణలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం కల్పించే అంశం వల్లనే జాప్యానికి కారణంగా చెబుతున్నారు.డిప్యూటీ సీఎం, స్పీకర్ రెండు కీలక పదవులు మాల సామాజిక వర్గానికి అవకాశం కల్పించడంతో కనీసం మంత్రివర్గంలో అయినా తమకు ప్రాధాన్యత కల్పించాలని మాదిగ సామాజిక వర్గం చేస్తోన్న డిమాండ్‌ను అధిష్ఠానం సీరియస్‌గా తీసుకొని ఆ దిశగా కసరత్తు చేస్తోన్నట్టు తెలిసింది. మంత్రివర్గంలో ఇప్పటికే మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రి దామోదర రాజనరసింహకు ప్రాతినిధ్యం కల్పించినప్పటికీ ఆయన తమ సామాజిక వర్గం కాదని ఆరుగురు మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేల వాదనతో అధిష్ఠానం ఏకీభవించినట్టు తెలిసింది. దీంతో మాదిగ సామాజిక వర్గం నుంచి మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే అంశంపై సందిగ్ధత నెలకొన్నట్టు తెలిసింది. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఢిల్లీకి వెళ్లిన సందర్భంగా ఆరుగురు మాదిగ ఎమ్మెల్యేలు మరోసారి తమ డిమాండ్‌పై అధిష్ఠానంతో చర్చించాల్సిందిగా విజ్ఞప్తి చేసారు. మరోవైపు అధిష్ఠానం పెద్దలకు కూడా లిఖిత పూర్వకంగా వారు లేఖ రాసారు.మంత్రివర్గ విస్తరణలో తమ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తూ సిఎం రేవంత్‌రెడ్డికి శుక్రవారం లేఖ అందజేసిన విషయం తెలిసిందే. వీరిలో ఎమ్మెల్యేలు మందుల సామేల్ (తుంగతుర్తి), కవ్వంపల్లి సత్యనారాయణ (మానకొండూరు), వేముల వీరేశం (నకిరేకల్), తోట లక్ష్మీకాంతరావు (జుక్కల్), అడ్లూరి లక్ష్మణ్ కుమార్ (ధర్మపురి), కాలె యాదయ్య (చేవెళ్ల)లు ఉన్నారు. తమ కోటాలో మంత్రివర్గంలో ఉన్న దామోదర రాజనర్సింహ మాదిగ కాదని, ఆయనది ఉపకులమని వారు తమ లేఖలో పేర్కొన్నారు. మాదిగ సామాజిక వర్గ జనాభా రాష్ట్రంలో 2011 జనగణన ప్రకారం 33 లక్షల మంది ఉన్నారని, మాలలకు డిప్యూటీ సిఎం, స్పీకర్ పదవి దక్కడంతో మంత్రివర్గంలో అయినా తమకు చోటు కల్పించాలని ఆ లేఖలో వారు పేర్కొన్నారు.

## దేశ చరిత్రలోనే ఓ రికార్డు

ప్రమాద బీమా, కారుణ్య నియామక పత్రం అందించడం ప్రభుత్వ ఆలోచనకు, కార్యాచరణకు, మానవీయ కోణానికి అద్దం పడుతుంది అన్నారు. కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని మొదట సింగరేణిలో ప్రవేశపెట్టి అనంతరం విద్యుత్ సంస్థల్లోనూ ఆచరణలోకి తీసుకువచ్చిన విషయాన్ని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కోటి రూపాయల పైబడి ప్రమాద బీమా విద్యుత్ సంస్థలో పనిచేసే కార్మికుల అందరిలో ఓ కొత్త భరోసా నింపుతుంది అన్నారు. విద్యుత్ ఉద్యోగులు అంకిత భావంతో రాష్ట్ర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. ప్రభుత్వ ఆలోచనను సమర్థవంతంగా అమలు చేసిన NPDCL CMD వరుణ్ రెడ్డిని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అభినందించారు. కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి విద్యుత్తు, బ్యాంకు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జిల్లా పేరు మార్పు

వైఎస్సార్ జిల్లా పేరును మారుస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. వైఎస్సార్ కడప జిల్లా పేరును కడప జిల్లాగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం జీఓలో పేర్కొంది. వైఎస్సార్ జిల్లాకు కడప పేరును కలపాలని గతంలోనే రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. కాగా 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కడప జిల్లాకు వైఎస్సార్ కడప జిల్లాగా పేరు పెట్టిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు మీద ఆయన సొంత జిల్లాకు పేరు పెట్టారు. కానీ, ఇప్పుడు ఆ పేరును తొలగిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ఈ 2న పంచాయతీ ఎన్నికలపై..

కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రస్తావనకు వచ్చినట్టు తెలిసింది. పంచాయతీ ఎన్నికలు జరపాలని ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్నదని సీఎం తెలుపగా, ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసి ఉంచామని అధికారులు చెప్పినట్టు సమాచారం. బ్యాలెట్ పేపర్లు సైతం ముద్రించి సిద్ధంగా ఉంచామని చెప్పినట్టు తెలిసింది. సీఎంతో భేటీ అనంతరం తొలిసారిగా కమిషనర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇతర ముఖ్య అధికారులతో మాట్లాడినట్టు అధికారవర్గాలు సైతం వెల్లడించాయి. ఏ సమయంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడవచ్చని, సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపాయి.

**ఆలస్యమైతే మరింత నష్టం?**

రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది. కేంద్రం, 15వ ఫైనాన్స్ నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన నిలిచింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి 15 నెలలు దాటింది. అయినా, ఎన్నికలు నిర్వహించక పోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామీణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇంకా ఆలస్యమైతే మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందని ప్రభుత్వ పెద్దలకు ఫీడ్‌బ్యాక్ అందింది. ఫలితాలు ఎలా వచ్చినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వ పెద్దల వద్ద మొర పెట్టుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు తమ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్తారని, తమపై కాస్త ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు. వెంటనే ఎన్నికలకు వెళ్లాలని కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి కూడా తీసుకొస్తున్నట్టు తెలిసింది. సన్నబియ్యం, రేషన్‌కార్డుల పంపిణీ, యువవికాసం వంటి పథకాల అమలు అంశం కలిసి వస్తుందని కూడా హస్తం నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఆ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం డిప్యూటీ సీఎం పలు సూచనలు ఇచ్చారు.

## రష్యా అధ్యక్షుడు పుతిన్ పై హత్యాయత్నం!?

తమ దళాలు ఆ డ్రోన్ దాడిని తిప్పికొట్టినట్లు కమాండర్ దాస్కిన్ తెలిపారు. కుర్స్క ప్రాంతంలో పుతిన్ పర్యటిస్తున్న సమయంలో.. అసాధారణ రీతిలో యూఏవీలను ఉక్రెయిన్ వదలింది. అయితే తమ దళాలు 46 యూఏవీలను కూల్చినట్లు రష్యా కమాండర్ పేర్కొన్నారు.డ్రోన్ల దాడి సయమంలో తమ వైమానిక రక్షణ దళాలు యాంటీ ఎయిర్‌క్రాఫ్ట్ కంబాట్ విన్యాసాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రెసిడెంట్ హెలికాప్టర్ క్షేమంగా ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. శత్రు డ్రోన్లను తిప్పికొట్టామని, ఏరియల్ టార్గెట్లను పేల్చివేసినట్లు దాస్కిన్ తెలిపారు. మంగళవారం నుంచి శుక్రవారం వరకు సుమారు 764 ఉక్రెయిన్ డ్రోన్లను నేల కూల్చినట్లు రష్యా పేర్కొన్నది. శనివారం, ఆదివారం కూడా వందల సంఖ్యలో మానవరహిత వైమానిక వాహనాలను ధ్వంసం చేసినట్లు చెప్పారు. యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ దేశాల సహకారంతో రష్యాపై దాడులకు ఉక్రెయిన్ తెగిస్తున్నట్లు విదేశాంగ మంత్రి తెలిపారు.

# ప్రాంతీయ పార్టీల్లో పవర్ పంచాయతీలు

> అధికారాన్ని చాలామంది ముళ్ళకిరీటంతో పోల్చుతుంటారు. కానీ కొంతమందికి ఆ అధికారాన్ని ఎలా వాడుకోవాలో తెలుసు. ఆ అధికారం ద్వారా ఏం చేయాలో కూడా తెలుసు. అందుకోసమే ఆ అధికారం కోసం ఏదైనా చేస్తారు.



మనదేశంలో జాతీయ పార్టీల కంటే ఎక్కువగా ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ప్రాంతీయ పార్టీలు జాతీయస్థాయి పార్టీలను సవాల్ చేస్తూ అధికారంలోకి వస్తున్నాయి. ఓ తమిళనాడులో డీఎంకే, తెలంగాణలో రెండుసార్లు భారత రాష్ట్ర సమితి, ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్సిపి, జార్ఖండ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్.. ఇలా చెప్పుకుంటూ పోతే జాబితా చాలా పెద్దది. ప్రాంతీయ పార్టీలు ప్రారంభంలో రాజకీయ మనుగడ కోసం ఇబ్బందిపడినప్పటికీ.. ఆ తర్వాత అధికారాన్ని సుస్థిరం చేసుకున్నాయి. ఏకంగా జాతీయ పార్టీలను సవాల్ చేసే స్థాయి దాకా ఎదిగిపోయాయి. సీట్ల పంపకం.. టికెట్ల పొత్తు.. ఇలా అనేక విషయాల్లోనూ ప్రాంతీయ పార్టీలు జాతీయ పార్టీల ముందు కాలర్ ఎగరేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఇప్పుడు కేంద్రంలో ఎన్డీఏ అధికారంలో ఉన్నప్పటికీ.. కొన్ని ప్రాంతీయ పార్టీలు ఆ కూటమికి సపోర్ట్ చేస్తున్నాయి. అందువల్లే నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా కొనసాగుతున్నారుప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో పవర్ పంచాయతీలు చాలానే చోటుచేసుకున్నాయి. ఇప్పుడే కొత్తగా షర్మిల తోనే మొదలు కాలేదు. ఇది కల్వకుంట్ల కవితతోనే ముగిసిపోదు.. మనదేశంలో ప్రాంతీయ పార్టీలలోనే పవర్ పాలిటిక్స్ ఎక్కువగా చోటుచేసుకున్నాయి. దీనికి బీజం సీనియర్ ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్ లో పడింది. నాడు ముఖ్యమంత్రిగా సీనియర్ ఎన్టీఆర్ ఉన్నప్పుడు అధికారం కోసం గొడవలు మొదలయ్యాయి. చివరికి సీనియర్ ఎన్టీఆర్ కు ఎటువంటి దుస్థితి ఎదురయిందో అందరికీ తెలుసు. చంద్రబాబు, లక్ష్మీపార్వతి మధ్య ఎలాంటి వివాదాలు చోటు చేసుకున్నాయి అప్పటి తరం వారికి బాగా తెలుసువైయస్సార్ కుటుంబంలో అధికారం కోసం ఇటీవల ఎన్నికల్లో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం. నాడు జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు షర్మిల కాలికి బలపం కట్టుకుని పాదయాత్ర చేశారు. చివరికి పార్టీలో తన ప్రభను కోల్పోయేసరికి అన్నపై తిరుగుజెండాను ప్రదర్శిస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పార్టీ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ.. అందులో ప్రధానమైనది వైయస్ షర్మిల అనడంలో ఎటువంటి సందేహం లేదు.ఇక ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబంలోనూ అధికారం కోసం చిచ్చు రేగినట్టు తెలుస్తోంది. కవిత పార్టీలోని విషయాలపై ప్రముఖంగా ప్రస్తావించినప్పటికీ.. ఆ విషయాలు బయటకు వచ్చిన తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇప్పటిదాకా లోగోట్టు బయటకు తెలియకుండా వ్యవహరించిన గులాబీ బాస్ కుటుంబం.. ఇప్పుడు ఒక్కసారిగా పట్టు తప్పింది. ఇప్పటికైతే కవిత మరో షర్మిల అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఈ రాజకీయ సంక్షోభాన్ని కెసిఆర్ ఎలా నివారిస్తారనేది చూడాలి.అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కు అమితమైన ప్రాధాన్యాన్ని కేసీఆర్ ఇచ్చారు. ఇది సహజంగానే కల్వకుంట్ల కవితకు నచ్చలేదట. పైగా రెండవ టర్మ్ చివరి రెండు సంవత్సరాలు సంతోష్‌రావు ప్రభుత్వంలో అన్ని తానై నడిపించాడట.

అది కల్వకుంట్ల కవితకు ఇబ్బందికరంగా పరిణమించిందట. ఒకానొక దశలో ఈ పరిణామాన్ని కేటీఆర్ కూడా తట్టుకోలేకపోయాడట. ఇక అప్పట్నుంచి కల్వకుంట్ల కవితలో ఆగ్రహం పెరిగిపోయిందట. చివరికి హరీష్ రావు కూడా ఫామ్ హౌస్ గేట్లు తెరుచుకోలేదట. ఇక ఇటీవల పార్లమెంట్ ఎన్నికల ముందు హరీష్ రావుతో బిజెపి పెద్దలు అప్రోచ్ అయ్యారట. దీంతో అప్రమత్తమైన కేసీఆర్ హరీష్ రావుకు టచ్ లోకి వెళ్ళాడట. వాస్తవానికి కల్వకుంట్ల కవిత అరెస్టు అయిన సందర్భంగా బిజెపి పెద్దలతో కేసిఆర్ టచ్ లోకి వెళ్తే.. అతని వ్యవహార శైలి గతంలో కాంగ్రెస్ పార్టీతో ఎలా ఉందో తెలుసుకున్న కమలం పెద్దలు వద్దనుకున్నారట.అటు కేటీఆర్.. ఇటు సంతోష్ రావు వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులను మనసులో పెట్టుకున్న కవిత హరీష్ రావుకి టచ్లోకి వెళ్లారట. అయితే ఈ పరిణామాన్ని ఊహించిన కేసీఆర్ హరీష్ రావుకి వర్తమానం పంపారట. అందువల్లే ఆయన ఇటీవల ఫామ్ హౌస్ కి వెళ్లి చాలాసేపు చర్చించారట. అంతేకాదు ఇటీవల కేటీఆర్ కూడా హరీష్ రావును కలవడానికి ప్రధాన

> **కవిత పార్టీలోని విషయాలపై ప్రముఖంగా ప్రస్తావించినప్పటికీ.. ఆ విషయాలు బయటకు వచ్చిన తీరు ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇప్పటిదాకా లోగోట్టు బయటకు తెలియకుండా వ్యవహరించిన గులాబీ బాస్ కుటుంబం.. ఇప్పుడు ఒక్కసారిగా పట్టు తప్పింది. ఇప్పటికైతే కవిత మరో షర్మిల అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే ఈ రాజకీయ సంక్షోభాన్ని కెసిఆర్ ఎలా నివారిస్తారనేది చూడాలి.అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కు అమితమైన ప్రాధాన్యాన్ని కేసీఆర్ ఇచ్చారు. ఇది సహజంగానే కల్వకుంట్ల కవితకు నచ్చలేదట. పైగా రెండవ టర్మ్ చివరి రెండు సంవత్సరాలు సంతోష్ రావు ప్రభుత్వంలో అన్ని తానై నడిపించాడట. అది కల్వకుంట్ల కవితకు ఇబ్బందికరంగా పరిణమించిందట.**

కారణం కూడా ఇదేనట. ఇక కవితకు బాల్క సుమన్ కు ఇచ్చిన ప్రాధాన్యం కూడా పార్టీలో ఇవ్వడం లేదట. ఇటీవల అమెరికాలో భారత రాష్ట్ర సమితి రజతోత్సవాలను నిర్వహించడానికి ఏర్పాట్లు మొదలు పెట్టిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఏర్పాట్లును పర్యవేక్షించడానికి బాల్క సుమన్ కేటీఆర్ ప్రతినిధిగా అమెరికా వెళ్లిపోయాడు. అయితే అమెరికాకు వెళ్లిన కవితకు అక్కడి తెలుగు సంఘాలు.. అక్కడి భారత రాష్ట్ర సమితి నాయకులు ఆహ్వానం పలకలేదట. కనీసం పట్టించుకోలేదట.. అందువల్లే కవిత ఈ స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలుస్తోంది.మహారాష్ట్రలో శివసేన పార్టీలో ఠాక్రె కుటుంబ సభ్యుల మధ్య ఎలాంటి వివాదాలు జరుగుతున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన వివాదం అధికారాన్ని దూరం చేస్తోంది. రెండు కుటుంబాల మధ్య ఏర్పడిన విభేదాలను ఇతర పార్టీలు క్యాష్ చేసుకుంటున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో సమాజ్వాది పార్టీలో అఖిలేష్ యాదవ్, శివపాల్ యాదవ్ మధ్య అధికారం కోసం ఒక యుద్ధమే సాగింది. చివరికి అఖిలేష్ యాదవ్ పార్టీ మీద పట్టు సాధించినప్పటికీ.. శివపాల్ యాదవ్ తో ఇప్పటికీ వైరుధ్యాలే కొనసాగుతున్నాయి.ఇక తమిళనాడులో కరుణానిధి కుటుంబంలో అధికారం కోసం గతంలో గొడవలు జరిగాయి. కరుణానిధి చనిపోయిన తర్వాత పార్టీ మీద స్టాలిన్ పూర్తిస్థాయిలో పట్టు పెంచుకున్నాడు. కనిమొళి, అలగిరి ప్రేక్షక పాత్రకు పరిమితమయ్యారు. ఇప్పటికైతే స్టాలిన్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నప్పటికీ.. భవిష్యత్తు కాలంలో ఏదైనా జరగొచ్చు అనే సంకేతాలు మాత్రం కనిపిస్తున్నాయి. పంజాబ్ రాష్ట్రంలో శిరోమణి అ కాళి దళ్ పార్టీలో ఏర్పడిన పవర్ పాలిటిక్స్ గురించి చాలా రోజుల పాటు జాతీయ మీడియాలో భారీ ఎత్తున్నే కథనాలు ప్రసారమయ్యే.. బాదల్ కుటుంబ సభ్యుల పెత్తనాన్ని నిరసిస్తూ పార్టీ నాయకులు వేరే దారులు చూసుకున్నారు. ఇక నాటి నుంచి పంజాబ్లో శిరోమణి అ కాళిదల్ అధికారంలోకి రావడం అటు ఉంచితే.. కనీసం చెప్పుకోదగ్గ స్థానాలు కూడా గెలవలేకపోతోంది.ఇక బీహార్లో లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబంలో అధికారం కోసం చాలానే పంచాయతీలు జరిగాయి. ఇప్పటికైతే తేజస్విని యాదవ్ చేతిలో పార్టీ ఉన్నప్పటికీ.. భవిష్యత్తు కాలంలో ఎటువంటి ఘటనలైనా చోటు చేసుకోవచ్చని తెలుస్తోంది. త్వరలో అక్కడ జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తేజస్విని యాదవ్ నాయకత్వాన్ని లాలూ ప్రసాద్ యాదవ్ మిగతా కుమారులు ప్రశ్నించే అవకాశం లేక పోలేదని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి.

# 11 ఏళ్లలో ఎంతో సాధించాం



▶▶ మొదటిపేజీ తరువాయి

ఇంత పెద్ద ఘనత సాధించిన ప్రధాని మోదీ.. తన ఈ 11 ఏళ్ల పాలనలో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా అవతరించింది. యునైటెడ్ స్టేట్స్, చైనా, జర్మనీ తర్వాత అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ మనదే అని గర్వంలో ప్రతి భారతీయుడు చెప్పుకోవచ్చు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్, 2019లో జరిగిన బాలకోట్ వైమానిక దాడి ఆయన నాయకత్వంలో భారత్ బలమేంటో ప్రపంచానికి తెలిసొచ్చింది దేశ పౌరులపై పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రస్థావరాలను పాకిస్థాన్‌లోకి చొచ్చుకెళ్లి మరీ కూల్చాం. ఆపరేషన్ సిందూర్‌తో ఈ ప్రపంచానికి భారత సైనిక శక్తి గురించి చాటిచెప్పాం.

ఈ సాహసోపేతమైన చర్యలు భారతదేశ ప్రతిష్టను పెంచాయి.మోడీ ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ పరివర్తన, వ్యాపార సౌలభ్యానికి అపూర్వమైన ప్రాధాన్యతనిచ్చింది. భారత్‌మాల హైవే నెట్‌వర్క్, స్మార్ట్ సిటీలు, రైలు, వాయు కనెక్టివి వేగవంతమైన విస్తరణ వంటి ప్రాజెక్టులు భారతదేశ స్థాయిని పెంచడంలో దోహదపడ్డాయి. GST, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాల అమలు వంటి వ్యూహాత్మక ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని ప్రపంచ పెట్టుబడులకు ఆకర్షించాయి.నీతి ఆయోగ్ తాజా నివేదిక ప్రకారం.. గత తొమ్మిదేళ్లలో దాదాపు 25 కోట్ల మంది పేదరికం నుండి బయటపడ్డారు. ఆయుష్మాన్ భారత్ నిర్వహణకు భారతదేశం వేదిక అయింది. 50 కోట్ల మంది భారతీయులకు వర్తించే ఈ ఆయుష్మాన్ భారత్ పేదలకు, మధ్యతరగతి ప్రజలకు భరించగల స్థాయిలో నాణ్యమైన వైద్యసేవలను సమకూర్చుతుంది. ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్ ధన్ యోజన ద్వారా అవ్యవస్థీకృత రంగంలో 42 కోట్ల మందికి పైగా పింఛన్ అందించారు. యావత్తు ప్రపంచం సంవత్సరంలో ఒక రోజును “అంతర్జాతీయ యోగ దినం” గా పాటించాలన్న మోదీ పిలుపునకు ఐక్య రాజ్య సమితిలో అద్భుత స్పందన వచ్చింది. ప్రతి సంవత్సరంలో జూన్ 21వ తేదీని “ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ యోగ దినం”గా పాటించాలన్న తీర్మానాన్ని177 సభ్యత్వ దేశాలు ముక్తకంఠంతో ఆమోదించాయి. 17 సంవత్సరాల అనంతరం నేపాల్, 28 సంవత్సరాల అనంతరం ఆస్ట్రేలియా, 31 సంవత్సరాల అనంతరం ఫిజీ, 34 సంవత్సరాల అనంతరం సెషెల్స్, యుఎఇ లలో పర్యటించిన మొట్ట మొదటి భారత ప్రధాన మంత్రిగా మోదీ నిలిచారు. తొలి సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయగానే మోదీ.. ఐక్య రాజ్య సమితి, బిఆర్ఐసిఎస్ (బ్రిక్స్), సార్క్, జి20 శిఖరాగ్ర సమావేశాల లో పాల్గొన్నారు. ప్రధాన మంత్రి మోదీకి ఎన్నో అంతర్జాతీయ అత్యున్నత పౌర పురస్కారాలు లభించాయి. సౌదీ అరేబియా ఆయన కు తమ అత్యున్నత పౌర పురస్కారం సాష్ ఆఫ్ కింగ్ అబ్దులజీజ్ తో సత్కరించింది. మోదీకి అత్యున్నత పౌర పురస్కారాలను ప్రదానం చేసిన వివిధ దేశాలలో రష్యా (ద ఆర్డర్ ఆఫ్ హోలీ అపాస్సల్ యాండ్రూ ద ఫస్ట్), పాలస్తీనా (గ్రాండ్ కాలర్ ఆఫ్ ద స్టేట్ ఆఫ్ పాలస్తీన్), అఫ్ఘనిస్తాన్ (అమీర్ అమానుల్లా ఖాన్ అవార్డ్), యుఎఇ (జయేద్ మెడల్), మాల్దీవ్స్ (రూల్ ఆఫ్ నిశాన్ ఇజ్జుద్దీన్) లు ఉన్నాయి. శాంతికి, అభివృద్ధికి చేస్తున్న కృషికి గుర్తింపుగా మోదీ 2018 లో ప్రతిష్ఠాత్మకమైన సియోల్ శాంతి బహుమతిని అందుకొన్నారు.

# నకిలీ విత్తనాల కంపెనీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

- నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం చేయాలి
- రాష్ట్ర డీజీపీకి బీజేపీ ఎస్టి మోర్చా రాష్ట్ర బృందం ఫిర్యాదు

**జయభేరి, హైదరాబాద్, మే 26:**



తెలంగాణ డిజిపి కార్యాలయంలో డిజిపి జితేందర్ రెడ్డి నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని - బీజేపీ ST మోర్చా రాష్ట్ర బృందం డీజీపీకి ఫిర్యాదు చేసింది.ములుగు జిల్లా వెంకటాపురం ఏజెన్సీ ప్రాంతాల్లో నకిలీ విత్తనాల వల్ల తీవ్రంగా నష్టపోయిన గిరిజన రైతులకు న్యాయం కల్పించాలంటూ, బీజేపీ ST మోర్చా రాష్ట్ర బృందం ఈరోజు రాష్ట్ర డీజీపీని కలిసి ఫిర్యాదు చేసింది.ఈ సందర్భంగా ST మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డా. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ -"గత కొద్ది నెలలుగా సింజంత, హైటెక్, బాయర్, సిబివంటి కంపెనీలు నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులతోనే ఈ మోసాలు జరుగుతున్నాయి. నాణ్యమైన విత్తనాలపై భరోసా ఉంచిన గిరిజన రైతులు పూర్తిగా నష్టపోయారు. అప్పుల్లో కూరుకుపోయిన కొందరు రైతులు ఆత్మహత్యలకు పాల్పడిన విషాదకర ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇది కేవలం వ్యవసాయ విఫలత కాదు - అమాయక గిరిజనులపై అవినీతి రాష్ట్ర ప్రభుత్వ కుట్ర. బాధ్యులైన కంపెనీలపై పీడియాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి. రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి. భవిష్యత్తులో ఇటువంటి మోసాలకు తావు లేకుండా చర్యలు తీసుకోవాలి," అని తెలిపారు.

1. 3000 ఎకరాలు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి 800 వందల మంది గిరిజన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి మరియు చనిపోయిన 5 గురు రైతుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి.
2. నకిలీ విత్తనాలను సరఫరా చేసిన కంపెనీలపై మనీలాండరింగ్ యాక్ట్, అలాగే యజమానులపై పీడియాక్ట్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
3. బాధ్యులైన ప్రభుత్వ అధికారులపై విచారణ జరిపి, తగిన చర్యలు తీసుకోవాలి.4. భవిష్యత్తులో ఇలాంటి మోసాలు జరగకుండా నియంత్రణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చెసారు.

"మంత్రి సీతక్క గారికి ఇసుక క్వారీలపై ఉన్న శ్రద్ధ, అందాల పోటీలపై ఉన్న ఆసక్తి గిరిజన రైతుల ఆత్మహత్యలపై ఏమాత్రం లేదని, వ్యవసాయ శాఖ మంత్రి కూడా స్పందించలేదని, ముఖ్యమంత్రి సమీక్షలు చేస్తున్నా, గిరిజన రైతుల విషయంలో పూర్తిగా విస్మరించారని, మంత్రివర్గంలో ఒక్క గిరిజన మంత్రిని కూడా నియమించని ఈ ప్రభుత్వ ధోరణి గిరిజనుల పట్ల అవమానకరంగా ఉంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ ST మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శ రవి నాయక్ నేనావత్,రాష్ట్ర కార్యదర్శి కుంజా సంతోష్,మహేష్ రూపావత్,బానోత్ అనూష,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

- ఆపదలో ఉన్న వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలన్న : మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్

**జయభేరి, శామీర్ పేట్, మే 26:**

శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామంలోని ఇందిరమ్మ కాలనికి చెందిన పడాల సింహాచలం ఇటీవల మృతి చెందారు. అయితే ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు 10 వేల రూపాయల ఆర్థిక సాయం అందాచేసి వారిని ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో అందరూ ముందుకు రావాలని కోరారు. వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు కోడూరి నర్మద, తుంకి స్వామి, కాలని వాసులు గంగిరెడ్డి, రాజేందర్, దాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లి ఎల్ ఓసి అందజేత



**జయభేరి, తుర్కపల్లి, మే 26 :**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన పనగట్ల వెంకటేశంకు నీమ్స్ హాస్పిటల్ లో బ్రెయిన్ సర్జరీ అవసరం కోసం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి ని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుంకరి సెట్టయ్య, పలుగుల శ్రీనివాస్, ఒగ్గు కృష్ణ, గడ్డమీది నిఖిల్, శివ, ఇంద్ర పాల బాలకృష్ణ, యాట పెంటయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


## బొడ్రాయి తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జాలే నరసింహారెడ్డి



**జయభేరి, చందంపేట :**

చందంపేట మండలంలోని కోరుట్ల గ్రామంలో గ్రామ ప్రజలు నిర్వహించిన బొడ్రాయి నాభిశీల తృతీయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు చందంపేట PACS చైర్మన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతా ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, యువ నాయకులు కోరుట్ల వెంకన్న, గణేష్, గోపీ కృష్ణ, ఇప్ప తిరుపతి, హరీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ బాలు నాయక్, అంజయ్య, సత్తి రెడ్డి, మధు రెడ్డి, కార్తీక్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదయ్య, తిరుపతయ్య, వెంకులు, బాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కృష్ణ, మహేష్, అంజి, వివిధ అనుసంధాన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి సేవ సంఘం నూతన కార్యవర్గం ఎంపిక



**జయభేరి, పరవాడ:**

మండల కేంద్రం అయ్యిన పరవాడ గ్రామంలో పరవాడ పరిసర ప్రాంతాలు పద్మశాలి సభ్యుల అందరు కలసి ఒక ఐక్యత ఉండాలని ఆదివారం రాత్రి పరవాడ శ్రీ రాముల వారి కోవెలలో నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకొన్నారు. ఈ యొక్క కార్యవర్గంలో సంఘ అధ్యక్షులుగా వానపల్లి అప్పలరాజు, ఉపాధ్యక్షులు. గుదే సంజీవరావు, కోశాధికారిగా తేలు పైడి రాజు, ప్రధాన కార్యదర్శి. దొడ్డి కృష్ణ, సహాయ కార్యదర్శి. సూరిశెట్టి మణికుమార్ కమిటీ ఆర్గనైజర్. వానపల్లి చలపతిరావు కార్యవర్గ సభ్యులు. దొడ్డి బాలాజీ ప్రధాన సలహాదారులుగా దొడ్డి సత్యనారాయణ, వానపల్లి సూరిబాబు, సిద్ధాంతి దేవుడు (టెంట్ హౌస్) గా ఎన్నికయ్యారు ఈ యొక్క కార్యక్రమంలో సంఘం సభ్యులు, పెద్దలు, యువత పాల్గొన్నారు.



## ఇందిరా మహిళా శక్తి పథకాలపై అవగాహన

**జయభేరి, సికింద్రాబాద్:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మారేడ్ పల్లి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో మోప్మా అధికారులు, బ్యాంకు మేనేజర్లు మరియు మహిళా సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వారికి ఇందిరా మహిళా శక్తి కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంలో భాగంగా కంటోన్మెంట్ మహిళలను కోటీశ్వరులను చేయడమే తన లక్ష్యం అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మెప్మా మరియు బ్యాంకు అధికారులు ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న పథకాలను, వినియోగించుకునే విధానాన్ని మహిళా సంఘాల సభ్యులకు వివరించారు.

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సక్రమంగా వినియోగించుకుంటే విజయం సాధించవచ్చని, సలహాలు, సూచనలు అందించడానికి అధికారులతో పాటు తను కూడా ఎప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. తను కూడా వ్యాపారం చేసి విజయం సాధించానని వ్యాపారానికి సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా.. తను స్వయంగా కూడా సలహాలు సూచనలు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఆలోచనలు ఎప్పుడూ పెద్ద స్థాయిలో ఉండాలని, దానికి తగ్గటు పట్టుదల కృషి ఉంటే తప్పక విజయం సాధించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలను వినియోగించుకునే వారికి ఎమ్మెల్యే అన్ని విధాల సహకారం అందిస్తాను అని హామి ఇచ్చారు. మహిళలు బాగుంటేనే కుటుంబం బాగుంటుంది, కుటుంబం బాగుంటేనే సమాజం బాగుటుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ మహిళల అభివృద్ధికి, సాధికారితకు పెద్ పీటవేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు.గతంలోని ఇక్కడి నాయకులకు, కంటోన్మెంట్ బోర్డు కు, రాష్ట్ర ప్రభుత్వానికి సమన్వయం లేక నిధులు తీసుకురావకపోవడంతో అభివృద్ధి వెనకబడిపోయిందని కాని ఇప్పుడు అలాంటి పరిస్థితులు లేవని తాను నిరంతరం ముఖ్యమంత్రి తో, ఇతర మంత్రులతో సమన్వయం చేసుకుంటూ కంటోన్మెంట్ కు నిధులు తెచ్చుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మోప్మా పట్టణ మిషన్ కోఆర్టినేటర్ ప్రకాశ్, అసిస్టెంట్ డిస్ట్రిక్ట మిషన్ కో ఆర్టినేటర్ నర్సింహులు, ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ రాజు నాయక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సునంద తో పాటు పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అల్లనేరేడు చెట్టు ఎక్కి ప్రాణాలు కోల్పోయిన యువకుడు

**జయభేరి, సికింద్రాబాద్ :**

అల్లనేరేడు చెట్టు నుంచి పడి యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కనాజీగూడ లో ఘటన జరిగింది. అల్లనేరేడు పండ్ల కోసం చెట్టెక్కి పండ్లు కోస్తుండగా అకస్మాత్తుగా కాలు జారి కింద పడి మృతి చెందాడు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీం వివరాలు సేకరించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. చనిపోయిన వ్యక్తి కోసం ఎవరు రాకపోవడంతో గుర్తుతెలియని మృతదేహంగా వివరాలు సేకరించారు.

# మందు చిందు.. డ్రగ్స్.. అబ్బో.. మామూలుగా లేదు

- ఫామ్‌హౌస్‌లో ఏడుగురు అమ్మాయిలు..
- 24 మంది అబ్బాయిలు..
- కట్ చేస్తే తెల్లవారుజామున..

**జయభేరి, బెంగళూరు :**



వీకెండ్ వస్తే చాలు పార్టీ జరగాల్సిందే..! ఫామ్‌హౌస్‌కి వెళ్లాలి.. ఫుల్లుగా ఎంజాయ్ చేయాలి..! ఇదే కాన్సెప్ట్ ఇప్పుడు 31 మంది ఐటీ ప్రొఫెషనల్స్‌ను చిక్కుల్లో పడేసింది. రేవ్ పార్టీపై సమాచారం అందడంతోనే రంగంలోకి దిగిన పోలీసులు.. హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.. ఆ తర్వాత లోపలికి వెళ్లగా.. అమ్మాయిలు.. అబ్బాయిలు జోష్‌మీద ఉన్నారు. మందు చిందు.. డ్రగ్స్.. అబ్బో.. మామూలుగా లేదు యవ్వారం అన్నట్లు ఉంది.. దీంతో పోలీసులు అందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. రేవ్ పార్టీ కలకలం రేపిన ఘటన కర్నాటక దేవనహల్లిలో చోటుచేసుకుంది. బెంగళూరులోని కన్నమంగళ గేట్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున జరిగిన పుట్టిన రోజు వేడుకలో మాదకద్రవ్యాలు సేవించినట్లు పోలీసులు తెలిపారు. ఈ రేవ్ పార్టీలో పాల్గొన్న 31 మందిని అరెస్టు చేశారు. వీరిలో అమ్మాయిలు అబ్బాయిలు ఉన్నారు. కన్నమంగళ దగ్గర్లోని ఫామ్‌హౌస్‌లో రాత్రంతా పార్టీ జరిగిందని పోలీసులు తెలిపారు. స్థానికులు ఈపార్టీపై సమాచారం ఇవ్వడంతో పోలీసులు యాక్షన్‌లోకి దిగి.. తెల్లవారు జామున ఐదు గంటలకు ఫామ్‌హౌస్‌లో అన్ని చోట్లా సోదాలు చేశారు. రేవ్ పార్టీలో పాల్గొన్న వాళ్లను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.. అదుపులోకి తీసుకున్న వారిలో ఏడుగురు యువతులు ఉన్నారని, వారిలో ఒక చైనా జాతీయురాలు కూడా ఉన్నారని అధికారులు తెలిపారు. దాదాపు హాజరైన వారందరూ ప్రైవేట్ రంగంలో పనిచేసే ఐటీ నిపుణులని అధికారులు చెబుతున్నారు.

అదుపులోకి తీసుకున్న వారిలో మాదకద్రవ్యాల వినియోగదారులు, సరఫరాదారులు ఇద్దరూ ఉన్నారని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (నార్త్ ఈస్ట్ జోన్) వీజే సజీత్ పీటీఐకి తెలిపారు. అరెస్టు చేసిన వారి నుండి రక్తం, మూత్ర నమూనాలను సేకరించి ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (FSL)కి పంపారు. రిపోర్టు అనంతరం చర్యలు ఉంటాయని తెలిపారు. రేవ్ పార్టీలో 31 మంది పాల్గొన్నారని.. ఈ దాడిలో కొద్ది మొత్తంలో కొకైన్, హాషిష్, హైడ్రో గంజాయి మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నామని సజీత్ తెలిపారు

బెంగళూరు శివారులోని ప్రాంతం కావడంతో దేవనహల్లి చుట్టుపక్కల ప్రాంతాల్లో చాలా రిసార్ట్‌లు, ఫామ్‌హౌస్‌లు ఉన్నాయి. ఇక్కడ వీకెండ్ పార్టీలు జరుగుతుంటాయి. ఇప్పుడు ఇలాంటి పార్టీలపై పోలీసులు కొరడ ఝుళిపిస్తున్నారు పోలీసులు..

# శామీర్ పేటలో సర్వేయర్లకు శిక్షణ

- శిక్షణ పొందిన వారు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచన: అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**జయభేరి, శామీర్ పేట్, మే 26:**






శామీర్ పేట మండలంలో నూతనంగా 146 మంది సర్వేయర్లు నియమితులయ్యారు. కాగా సర్వేయర్ల సర్టిఫికేట్ల వెరిఫికేషన్, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేయర్ల సర్టిఫికేట్ల వెరిఫికేషన్ పూర్తి అయిన తర్వాత మంగళవారం నుండి ప్రారంభం కానున్న శిక్షణ శిబిరంలో పాల్గొనాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం 52 రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని, శిక్షణ పొందిన వారు బాధ్యతాయుతంగా తమ విధులను నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం ఆయన అలియాబాద్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో కాసేపు మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో శామీర్ పేట తహసీల్దార్ యాదగిరి రెడ్డి, సర్వే ల్యాండ్రి కార్డ్స్ ఏడీ శ్రీనివాస్, బలరాం, డిప్యూటి ఐఓస్ సత్తమ్మ, డియోస్ శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.



## భయాందోళనకు గురి చేస్తున్న కరోనా వైరస్

**జయభేరి, బ్రహ్మంగారిమఠం:**



కరోనావైరస్ కొత్త రూపంలో పంజా విసురుతోంది. భారత్‌లో కరోనా వైరస్ మళ్లీ వేగంగా వ్యాప్తి చెందుతుండటం జనంలో గుబులు పుట్టిస్తోంది. దేశంలో కోవిడ్ 19 పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకి పెరుగుతోంది..

కరోనాతో ఇప్పటివరకు ఏడుగురు మృతి చెందారు.. యాక్టివ్ కేసుల సంఖ్య కూడా బాగా పెరిగింది.. చాప కింద నీరులా చల్లగా పాకేస్తోన్న కరోనా యాక్టివ్ కేసుల సంఖ్య దేశంలో వెయ్యి దాటిపోయింది..

తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక, ఢిల్లీలో బాధితులు పెరుగుతున్నట్లుగా తెలుస్తోంది. దీంతో అక్కడి వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమై కోవిడ్ నిబంధనల్ని, టెస్టులను చేయడం మొదలుపెట్టింది.

# ఆర్టీఐ రాష్ట్ర ప్రధాన కమిషనర్, కమిషనర్లకు సత్కారం

- మెమొంటోల్లు అందజేసి శాలువాతో సత్కరించిన స. హ. చట్టం రక్షణ సమితి సభ్యులు
- గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తాం
- ఆసక్తి కల మహిళలకు యువకులకు అరుదైన అవకాశం
- సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోర్ర కిషన్ నాయక్

**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ ను, కమిషనర్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి సభ్యులు. హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం భవన్ లో రాష్ట్ర సమాచార కమిషనర్ లు పీవీ శ్రీనివాసరావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి, మొహ్సినా పర్వీన్, వైష్ణవి లను సభ్యులు శాలువాతో సత్కరించి అభినంద నలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార ప్రధాన కమిషనర్ సమాచార కమిషనర్లతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలలో సమాచార హక్కు చట్టం గురించి మరింత



అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రశ్నించే అధికారం ప్రతి మానవుని హక్కు అని ప్రభుత్వాధికారులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాలలో తాండాలలో సమాచార హక్కు చట్టంపై రానున్న రోజుల్లో అవగాహన సదస్సు లు మరింత చేరువయ్య దిశగా ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ప్రజల కోసం ఎల్లప్పుడు తోడ్పడు తుందని ప్రజలకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించే దిశగా చట్టం పనిచేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన విద్యావంతులు సామాజిక స్పృహ కలిగిన వారు పనిచేయడానికి ఈ సందర్భంగా ఆహ్వానిస్తున్నామని వారు తెలియ జేశారు.

ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.







## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్, బీసీ ఏరియాలో 51 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు మరియు 12 లక్షల రూపాయలతో నాచారం, బాబానగర్ కాలనీలోని రజక శ్మశాన వాటికలో బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన MLA బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఈ శంకుస్థాపన కార్యక్రమంలో GHMC ఇంజినీరింగ్ DE రూపా, AE శ్రవంతి, BRS పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ఓల్డ్ మల్లాపూర్ వాసులు, నాచారం రజక సంఘం సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీలో రోడ్ల కొరకు ఎమ్మెల్యేకి వినతి పత్రం



**ఉప్పల్ :**

మల్లాపూర్ డివిజన్ నాచారం బాబా నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారె డ్డి. పలు అభివృద్ధి కార్యక్రమాలలో రాగా వారికి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి సమక్షంలో బాబా నగర్ దుర్గా నగర్ హనుమాన్ నగర్. కాలనీలో హిందూ ముస్లిం స్మశాన వాటిక సమస్యలపై అంబేద్కర్ భవన్ నిర్మాణం కొరకు కాలనీలో రోడ్ల కొరకు ఎమ్మెల్యేకి వినతి పత్రాన్ని పొన్నాల మహేందర్, జరిపోతుల భాస్కర్, భూపతి అశోక్, కందుల రాజు, దేవకుమార్, మూర్తి. ఎండి నయీమ్. జబ్బర్. రాజు గౌడ్. గోపాల్. వినతి పత్రాన్ని అందజేశారు. దానికి ఎమ్మెల్యే సాను కూలంగా స్పందించి త్వరలో పరిష్కారాన్ని జిహెచ్ఎంసి అధికారులతో మాట్లాడి ఇట్టి సమస్యలపై త్వరలో చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## ప్రతి ఒక్క సమస్యను కచ్చితంగా పరిష్కరించాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**అదిలాబాద్:**



బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం మరింత ఎదుగుతుంది. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయంలో గ్రీవెన్స్ డే నిర్వహణ. జిల్లా ఎస్పీకి సమస్యలను విన్నవించిన 40 మంది జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు.

**ఫోన్ ద్వారా సమస్యల పరిష్కారానికి ఆదేశాలు**

పోలీస్ స్టేషన్ కు వచ్చే మరియు పోలీస్ స్టేషన్ కు కేటాయించిన ప్రతి ఒక్క ఫిర్యాదును కచ్చితంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సిబ్బందికి ఆదేశించారు. సోమవారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రజా ఫిర్యాదుల రోజున నిర్వహించిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు, సమస్యలను విన్న జిల్లా ఎస్పీ త్వరితగతిన పూర్తి చేసి పరిష్కరించాలని ఫోన్ ద్వారా సిబ్బందికి ఆదేశించారు. సోమవారం పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా నలుమూలల నుండి దాదాపు 40 మంది ఫిర్యాదుదారులు వివిధ కారణాలతో జిల్లా ఎస్పీకి ఫిర్యాదులను అందించడం జరిగింది. అందించిన ఫిర్యాదులలో ముఖ్యంగా పట్టణంలో వివిధ రకాల మోసాలు జరిగిన వాటిపై ఫిర్యాదులను అందించారు. మోసం జరిగిన వెంటనే సరైన దర్యాప్తును పూర్తి చేసి సంబంధిత వారిపై కేసులను నమోదు చేయాలని సూచించారు. బాధితుల సమస్యలను పరిష్కరించినప్పుడే జిల్లా పోలీసుల కీర్తి ప్రతిష్టలు శిఖర స్థాయికి చేరుతాయని ప్రజలలో పోలీసుల పట్ల నమ్మకం మరింత పెంపొందించబడుతుందని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల కూడా సమాన రీతిలో వ్యవహరిస్తూ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తూ సరైన సమయంలో న్యాయం చేకూర్చే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలిపిరి మార్గంలో చిరుత సంచారం



**తిరుమల :**

అలిపిరి నడకమార్గంలో చిరుత సంచారం కలకలం రేపుతోంది. 350వ మెట్టు సమీపంలో చిరుతను చూసిన భక్తులు భయంతో పరుగులు తీశారు. అనంతరం భద్రతా సిబ్బందికి భక్తులు సమాచారం అందించారు. దీంతో భక్తులతో గోవింద నామాలు చెప్పిస్తూ సిబ్బంది కొండపైకి పంపిస్తున్నారు. చిరుత కోసం గాలింపు చేపట్టారు. కాగా గతంలోనూ పలుమార్లు తిరుమలలో చిరుతలు సంచరించిన సంగతి తెలిసిందే.

# కళ్లముందే కన్న తల్లి మృతి

- బోరున విలపించిన పిల్లలు
- చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో కన్నీళ్లు పెట్టించే ఘటన

**జయభేరి, సికింద్రాబాద్ :**



హైదరాబాద్‌లోని చెర్లపల్లి రైల్వేస్టేషన్‌లో ఆదివారం విషాదకర సంఘటన వెలుగు చూసింది. బోగి మారేందుకు ట్రైన్ దిగి మరో బోగిలోకి ఎక్కేందుకు ప్రయత్నించిన ఓ మహిళ ప్రమాదవశాత్తు ప్లాట్‌ఫాం మధ్యలో పడి ప్రాణాలు కోల్పోయింది. విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేమాన్ని హాస్పిటల్‌కు తరలించారు. కాగా మృతరాలు లింగంపల్లి హెచ్ఎంటీ టౌన్‌షిప్‌లో నివాసం ఉంన్న ఏపీవాసి శ్వేతగా గుర్తించారు.

బోగి మారేందుకు ట్రైన్ దిగి మరో బోగిలోకి ఎక్కేందుకు ప్రయత్నించిన ఓ మహిళ ప్రమాదవశాత్తు ప్లాట్‌ఫాం మధ్యలో పడి ప్రాణాలు కోల్పోయిన ఘటన హైదరాబాద్‌లోని చర్లపల్లి రైల్వే స్టేషన్‌లో వెలుగు చూసింది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల వివరాల ప్రకారం.. అనకాపల్లి జిల్లా దొండపూడికి చెందిన మట్టల వెంకటేష్, శ్వేత దంపతులు హైదరాబాద్‌లోని లింగంపల్లిలో ఉన్న హెచ్ఎంటీ టౌన్‌షిప్‌లో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు సంతానం. భర్త ప్రైవేట్ ఉద్యోగం చేస్తుండగా భార్య శ్వేత(33) హౌస్ వైఫ్‌గా ఉండి పిల్లలను చూసుకుంటుంది. అయితే పిల్లలకు సెలవులు ఉండడంతో ఇంటికి వెళ్లొస్తానని భార్య భర్తకు చెప్పగా.. అందుకు అంగీకరించిన భర్త వెంకటేష్ ఆదివారం భార్యతో పాటు పిల్లలను లింగంపల్లి స్టేషన్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో ఎక్కించారు. అయితే వీళ్లు ఎక్కాల్సి బోగి డి8 కాగా పొరపాటున డి3 భోగీలో ఎక్కారు. ఇక లింగంపల్లి స్టేషన్ నుంచి బయల్దేరిన ట్రైన్ చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాక.. వేరే ప్రయాణికులు వచ్చి ఆ సీట్లు తమవని చెప్పడంతో.. తాము వేరే బోగిలో ఎక్కామని అప్పుడు ఆమె గ్రహించింది. దీంతో పిల్లలతో సహా బోగి దిగి డీ8 వద్దకు చేరుకుంది. ఇక తమ ఇద్దరి పిల్లలను బోగీలోకి ఎక్కించింది. తాను కూడా ట్రైన్ ఎక్కుదామనుకునేలోపే రైలు కదిలింది. ఈ క్రమంలో త్వరగా ట్రైక్ ఎక్కే ప్రయత్నంతో శ్వేత ప్రమాదవశాత్తు రైలు, ప్లాట్‌ఫాం మధ్యలో పడిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలైన శ్వేత అక్కడికక్కడే మృతి చెందింది. కళ్లముందే తల్లి చనిపోవడంతో ఆ ఇద్దరు పిల్లలు గుండె పగిలేలా ఏడ్చారు. సమాచారంతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న భర్త వెంకటేష్ భార్య మృతదేహాన్ని చూసి ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. ఇక సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. పోస్ట్ మార్టం పూర్తయిన తర్వాత మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించనున్నారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## మహానాడుకు సర్వం సిద్ధం

**కడప :**

రాయలసీమ జిల్లాల నడిబొడ్డున కడప వేదికగా తెలుగుదేశం పార్టీ మహానాడు నిర్వహణకు సర్వం సిద్ధమైంది మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం పార్టీ కార్యకర్తలకు పెద్దపీట వేయడంతో పాటు పాలు చరిత్ర ఆత్మకు నిర్ణయాలకు వేదికగా నిలవనుంది తొలి రోజు 27వ తేదీన పార్టీ ప్రతినిధుల సభ సంస్థాగత నిర్మాణం భవిష్యత్తు కార్య చరణతోపాటు తెలుగుదేశం పార్టీ మౌలిక సిద్ధాంతాలు పార్టీ ఆవిష్కరణ పార్టీ నియమాలతో పాటు వాటి సవరణలపై ప్రధాన చర్చ జరగనున్నది అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వనున్నారు మంగళవారం ఉదయం 8.30 గంటలకు ప్రతినిధుల నమోదుతో పసుపు పండగ ప్రారంభమవుతుంది. అనంతరం ఫోటో ఎగ్జిబిషన్, రక్తదాన శిబిరాలు ప్రారంభించనున్నారు. ఉదయం 10.45 గంటలకు పార్టీ జాతీయ అధ్యక్షులు, పొలిట్బ్యూరో సభ్యులు, ఇతర ముఖ్య నాయకులు వేదికపైకి చేరుకుంటారు. పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తారు. అనంతరం 'మా తెలుగు తల్లికి' గీతాలాపనతో మహానాడు లాంఛనంగా ప్రారంభమవుతుంది. ఆ తర్వాత పార్టీ కోసం పనిచేసి మృతిచెందిన కార్యకర్తలు, నేతలకు సంతాపం తెలియజేస్తారు. తర్వాత ప్రధాన కార్యదర్శి నివేదిక సమర్పిస్తారు. 11.30 గంటలకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్వాగతోపన్యాసం చేస్తారు. కోశాధికారి పార్టీ జమాఖర్చుల నివేదిక సమర్పిస్తారు.

## ఆడపిల్ల పుట్టిందని సంబరాలు

**మెదక్, మే 26:**

బ్బాయి పుడితే అదేదో ప్రపంచాన్ని జయించినట్లుగా ఫీలవుతుంటారు. అమ్మాయి కంటే అబ్బాయికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు. కానీ ఈ పరిస్థితి ఇప్పుడిప్పుడే మారుతుంది. ఆడపిల్ల పుడితే తమ ఇంటికి ప్రిన్సెస్ వచ్చిందనే భావించే మనుషులు తారసపడుతున్నారు. తాజాగా మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఆడబిడ్డను అలానే ట్రీట్ చేసింది ఓ కుటుంబం. ఇంటికి మహాలక్ష్మి లాంటి ఆడబిడ్డతో వచ్చిన దంపతులకు పూలు చల్లుతూ స్వాగతం పలికారు కుటుంబీకులు.వివరాల్లోకి వెళ్తే మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన కరుణాకర్, స్పందన దంపతులకు 27 రోజుల క్రితం ఆడపిల్ల పుట్టింది. ఇటీవల అమ్మమ్మగారి ఇంట్లో తొట్టెల కార్యక్రమం నిర్వహించారు. కాగా కరుణాకర్ నర్సాపూర్‌లోని తన నివాసానికి పుట్టిన పాపను తీసుకొస్తుండగా బంధుమిత్రులు, కుటుంబసభ్యులు అందరూ కలిసి పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. తమ ఇంటికి సాక్షాత్తూ మహాలక్ష్మి వచ్చిందని సంబరపడ్డారు. ఆడపిల్ల పుట్టగానే భారం అనుకొని విసిరేసిన తల్లిదండ్రులను చూసాం, కడుపులో పెరుగుతుంది ఆడపిల్లని తెలుసుకొని అబార్షన్లు చేయించే తల్లిదండ్రులను చూసాం. కానీ ఆడపిల్ల పుట్టడంతో సంబరాలు జరుపుకుంటూ ఘనంగా స్వాగతించడం మాత్రం చాలా అరుదు. నిజంగా ఈ కుటుంబాన్ని అభినందిచాల్సిందే.

# తల వంచని మువ్వన్నెల జెండా కోసం..

- శత్రువుల గూళ్లలోకి అడుగుపెట్టి చరిత్ర రాసిన వీరులు కోసం తిరంగా ర్యాలీ
- GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్ :**




"మనం సైతం దేశం కోసం" అనే స్ఫూర్తితో CITIZEN FOR NATIONAL SECURITY ఆధ్వర్యంలో ఎల్.బి నగర్ నియోజకవర్గంలోని దిల్ సుఖ్ నగర్ బస్ స్టాప్ పూజలు నిర్వహించి అక్కడి నుండి కొత్తపేట (అష్టలక్ష్మి దేవాలయం కమాన్) వరకు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, RSS ప్రచారక్ అప్పల ప్రసాద్, GHMC డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. "మన దేశ సైనికులు పాకిస్తాన్ ఉగ్రవాదులపై చేసిన ఆపరేషన్ సింధూరం విజయవంతంగా ముగిసిందంటే అది వారి ధైర్యం,సమర్పణ,దేశభక్తికి నిదర్శనం. దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రతి భారతీయుడి గుండెను గర్వంతో నింపుతాయి. సైనికుల దృఢతకు, త్యాగానికి మద్దతు, ఈ ర్యాలీలో ప్రజల భాగస్వామ్యం గణనీయంగా ఉండటం అనేది దేశభక్తి భావోద్వేగాన్ని చాటుతోంది. దేశ రక్షణలో తమ వంతు బాధ్యతను తెలుసుకోవాలి అని అన్నారు. CNS ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ మాజీ సైనికుల, Navy, RSS, కలిసి నిర్వహించుకోవడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు,నావి సైనికులు,రంగారెడ్డి జిల్లా అర్బన్, రూరల్ అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రాజ్ భూపాల్ గౌడ్, మాజీ అధ్యక్షులు సామ రంగారెడ్డి, అందాల శ్రీరామ్ యాదవ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగా మధుసూదన్ రెడ్డి, ఎల్బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కార్పొరేటర్లు, రాష్ట్ర,జిల్లా, డివిజన్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్స్, కాలనీ సంక్షేమ సభ్యులు, యువత ప్రతి ఒక్కరు పాల్గొన్నారు.

జయభేరి సినిమా
05
27-05-2025
మంగళవారం
jayabheridaily.com

# అనగనగా ఒక సంక్రాంతి రాజు



హీరో నవీన్ పోలిశెట్టి ప్రస్తుతం 'అనగనగా ఒక రాజు' అనే కామెడీ ఎంటైర్టైనర్‌లో నటిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయిక. మారి దర్శకుడు. సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మాతలు. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల కానుంది. సోమవారం మోషన్‌పోస్టర్‌ను విడుదల చేశారు. నిర్మాతలు మాట్లాడుతూ 'ఈ ఏడాది సంక్రాంతికి మా సంస్థ నుంచి వచ్చిన 'డాకు మహారాజ్' బ్లాక్‌బస్టర్ విజయాన్ని నమోదు చేసింది. ఆ సెంటిమెంట్‌ని కొనసాగిస్తూ వచ్చే ఏడాది సంక్రాంతికి 'అనగనగా ఒక రాజు' సినిమాను విడుదల చేస్తున్నాం. వచ్చే సంక్రాంతికి హీరో నవీన్ పోలిశెట్టి నవ్వుల పండుగను తీసుకురాబోతున్నాడని మోషన్ పోస్టర్‌తోనే అర్థమైంది. రేపు పండక్కి రానున్న అసలుసిసలు సంక్రాంతి సినిమా ఇది.' అని పేర్కొన్నారు. ఈ చిత్రానికి నిర్మాణం: సితార ఎంటైర్టెన్మెంట్స్, ఫార్చ్యూర్‌ఫోర్ సినిమాస్.



# అక్కినేని అఖిల్ పెళ్లికి వేళాయే..

అక్కినేని మూడో తరం హీరోలు నాగ చైతన్య, అఖిల్ ఇప్పుడిప్పుడే కెరీర్‌లో గాడిన పడుతున్నారు. నాగ చైతన్య తండేల్ చిత్రం పెద్ద హిట్ కాగా, అఖిల్ కూడా తన తదుపరి సినిమాతో భారీ హిట్ కొట్టడం ఖాయం అనే టాక్ వినిపిస్తుంది. కెరీర్ విషయం కాసేపు పక్కన పెడితే వీరి పర్సనల్ లైఫ్ కాస్త డిస్ట్రబ్ అయింది. నాగ చైతన్య.. సమంతని ప్రేమించి పెళ్లి చేసుకున్నా కొద్ది రోజుల తర్వాత వారిద్దరు విడిపోయారు. ఇక అఖిల్... శ్రేయా భూపాల్‌తో నిశ్చితార్థం చేసుకున్నా ఆ రిలేషన్ పెళ్లి వరకు వెళ్లలేదు. అయితే నాగార్జున పెద్ద కుమారుడు నాగచైతన్య 2024 డిసెంబర్ లో నటి శోభిత ధూళిపాళను వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ జంట సంతోషంగానే ఉంది.


ఇక అఖిల్ కూడా పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రముఖ వ్యాపారవేత్త జుల్ఫీ రవ్డ్జీ కుమార్తె జైనబ్‌తో అఖిల్ నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే. గత సంవత్సరం నవంబర్ 26న వీరి నిశ్చితార్థం జరగగా, అందుకు సంబంధించిన ఫొటోలని నాగార్జున తన సోషల్ మీడియాలో షేర్ చేశాడు. ఇక నిశ్చితార్థం తర్వాత ఈ జంట పలుమార్లు ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు. సరదాగా వెకేషన్స్‌కి వెళుతూ ఫుల్‌గా ఎంజాయ్ చేస్తున్నారు. ఇక అక్కినేని అఖిల్ వివాహం ఖరారైనట్లు తెలుస్తోంది. జూన్ 6న ఆయన పెళ్లి జరగబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన అయితే రావలసి ఉంది. ప్రస్తుతం పెళ్లి ఏర్పాట్లు జరుగుతున్నాయని అంటున్నారు. అక్కినేని అఖిల్ సిసింద్రీ (1994) చిత్రంతో బాల నటుడిగా సినిమా పరిశ్రమలో అడుగు పెట్టారు. ఇక అఖిల్ (2015) సినిమాతో పూర్తిస్థాయి హీరోగా అరంగేట్రం చేశాడు . హీరోగా తొలి సినిమాతోనే ఫిలింఫేర్ అవార్డును గెలుచుకున్నా కాని ప్రేక్షకులని అంతగా మెప్పించలేకపోయాడు. ఆ తర్వాత హలో (2017), మిస్టర్ మజ్ను (2019), మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ (2021) చిత్రాలు చేశాడు. గతేడాది ఏజెంట్ చిత్రంతో పలకరించాడు. ఇలా వరుస సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నా హిట్ అనేది అందుకోలేకపోతున్నాడు. ఇక ప్రస్తుతం అఖిల్ లెనిన్ అనే మూవీ చేస్తున్నాడు. ఈ చిత్రానికి కిశోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తుండగా, ఇందులో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. ఇటీవల రిలీజైన టైటిల్ టీజర్ మాత్రం సినిమాపై భారీ అంచనాలే పెంచింది.

# ఎంత ముద్దుగావుందో..



రుక్సార్ ధిల్లన్ ప్రధానంగా తెలుగు సినిమాల్లో పనిచేస్తుంది. అలాగే కన్నడ , హిందీ సినిమాల్లో కూడా నటించింది. రుక్సార్ ధిల్లన్ 1993 అక్టోబర్ 12న లండన్‌లో జన్మించింది. ఆమె పంజాబీ ఫ్యామిలీకి చెందిన అమ్మాయి. ఆమె బాల్యం గోవాలో గడిచింది. ఈ సినిమాలో అందం అభినయంతో ఆకట్టుకున్న ఈ వయ్యారి భామ. కృష్ణార్జున యుద్ధం సినిమా కంటే ముందు ఆకతాయి అనే సినిమాలో నటించింది. ఆ తర్వాత శిరీష్ హీరోగా నటించిన ఏబీసీడీ సినిమాలో నటించి మెప్పించింది రుక్సార్ ధిల్లన్. ఆతర్వాత విశ్వక్ సేన్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. అశోక వనంలో అర్జున కల్యాణం సినిమాతో హిట్ అందుకుంది. ఆతర్వాత స్పార్క్ సినిమాలో నటించి మెప్పించింది ఈ అందాల భామ. అయితే ఈ చిన్నది సాలిడ్ హిట్ మాత్రం అందుకోలేక పోయింది. దాంతో పాటు ఇప్పుడు ఈ బ్యూటీకి అవకాశాలు కూడా తగ్గిపోయాయి. దాంతో సినిమాల పరంగా ఈ చిన్నది ఎక్కడ కనిపించడం లేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం తన అందాలతో దుమారం రేపుతోంది. సారీ లుక్ లో ట్రెడిషనల్ గా కనిపిస్తూనే మరోవైపు మోడ్రన్ డ్రస్సుల్లో మెప్పిస్తుంది. రెగ్యులర్ గా తన గ్లామరస్ ఫోటోలను పంచుకుంటూ కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తోంది. తాజాగా ఈ అమ్మడు కొన్ని ఫోటోలు వదిలింది. ఆ ఫోటోలు ఇప్పుడు కుర్రాళ్ళ గుండెల్లో బాణాలు గుచ్చుతున్నాయి. అలాగే క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

# పాన్ ఇండియా క్రేజ్..



టాలీవుడ్ ను కొత్త అందాలు పలకరిస్తున్నాయి. కొత్త హీరోయిన్స్ చాలా మంది తన అందంతో నటనతో ఆకట్టుకుంటున్నారు. అలా టాలీవుడ్ కు పరిచయమైన భామే ప్రీతి ముకుందన్. ఈ చిన్నది ఇటీవలే టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలో నటిస్తుంది. ప్రీతి ముకుందన్ టీవీ షోలో నృత్య ప్రదర్శనల లో తన కెరీర్ ను ప్రారంభించింది. ప్రీతి ముకుందన్ మొదటి మ్యూజిక్ ఆల్బమ్ 'ముత్తు ము2' యూట్యూబ్ లో 4.2 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి పేరొందినది. ఆతర్వాత ఈ చిన్నదానికి సినిమా ఆఫర్స్ వచ్చాయి. శ్రీవిష్ణు సరసన 'ఓం భీమ్ బుష్' సినిమాతో హీరోయిన్ గా మారింది. 'ఓం భీమ్ బుష్' చిత్రం విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఈ సినిమాలో ప్రీతి ముకుందన్ అందంతో పాటు అభినయంతోనూ ఆకట్టుకుంది. ఇక ఇప్పుడు కన్నప్ప సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. మంచు విష్ణు తెరకెక్కిస్తున్న కన్నప్ప సినిమాతో మరోసారి ప్రేక్షకులను కవ్వించనుంది ప్రీతి ముకుందన్మంచు. కన్నప్ప సినిమా పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు రానుంది. మొన్నామధ్య కన్నప్ప సినిమాలో నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ నటిస్తుందని అనౌన్స్ చేస్తూ ఓ అందమైన పోస్టర్ వదిలారు. సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేస్తుంది ఈ చిన్నది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన ఫోటోలు చుస్తే నోరెళ్లబెట్టాల్సిందే.. ఈ ఫొటోలకు కుర్రాళ్ళు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

# పైలట్ అవ్వాల్సింది..



సాధారణంగా థియేటర్లలో రిలీజయ్యాకే ఓటీటీలోకి వస్తుంటాయి సినిమాలు. అయితే ఇటీవల నేరుగా ఓటీటీలో విడుదలై సూపర్ హిట్ గా నిలిచిన ఓ సినిమా ఇప్పుడు రివర్స్ లో థియేటర్లలో విడుదలవుతోంది. అదే అక్కినేని సుమంత్ హీరోగా నటించిన అనగనగా. ఇటీవలే నేరుగా ఈటీవీ విన్ లో విడుదలైన ఈ మూవీ అందరి మన్ననలు అందుకుంటోంది. పలువురు సినీ ప్రముఖులు, విమర్శకులు కూడా ఈ సినిమాపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. పిల్లల చదువు, పెంపకం, తల్లి దండ్రుల బాధ్యత గురించి ఈ సినిమాలో ఎంతో అద్భుతంగా చూపించారని అనగనగా సినిమా యూనిట్ పై ప్రశంసల జల్లు కురుస్తోంది. సన్నీ తెరకెక్కించిన ఈ ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్ లో వ్యాస్ పాత్రలో సుమంత్ మరోసారి అదరగొట్టాడు. ఇక అతని భార్య, స్కూల్ ప్రిన్సిపాల్ పాత్రలో కాజల్ చౌదరి కూడా ఎంతో అందంగా కనిపించింది. ఇది ఆమెకు మొదటి సినిమా. అయినా ఓ పిల్లాడికి తల్లిగా ఎంతో అద్భుతంగా నటించింది. అనగనగా సక్సెస్ నేపథ్యంలో కాజల్ చౌదరి గురించి కొన్ని ఆసక్తికర విషయాలు తెలుసుకుందాం రండి.

బీహార్‌లోని పాటలీపత్రకు చెందిన కాజల్ చౌదరి కాన్పూర్‌లో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్ నుంచి ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకుంది. అయితే చదువుకుంటోన్న సమయంలోనే మోడల్ గా కెరీర్ ప్రారంభించింది. పలు అందాల పోటీల్లోనూ సత్తా చాటింది. ఇదే క్రమంలో మిస్ యూనివర్స్ బీహార్‌గా (2024) కూడా ఎంపికైంది కాజల్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com